క్లుప్తంగా

వలంటీర్లు రాజీనామా



నిజాంపట్నం: మండలంలోని కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని 20 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేసి పంచాయతీ సెక్రటరీ ప్రసాద్‌కు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ నిస్వార్థ సేవలందిస్తున్న తమపై మొదటి నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిలు విషం కక్కుతూనే ఉన్నారని అన్నారు. వలంటీరు వ్యవస్థను తొలగించాలని చంద్రబాబు కూటమి కుటిల ప్రయత్నాలు చేసిందన్నారు. వలంటీర్లను పెన్షన్ పంపిణీ చేయవద్దని ఈసీ చెప్పటంతో సచివాలయాలకు వెళ్లి వృద్ధులు పింఛన్ తీసుకునేందుకు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆ ఇబ్బందులను చూసి చలించి తాము స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.



అనంతవరం(వేమూరు): కొల్లూరు మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన 9 మంది వలంటీర్లు రాజీనామా చేసి రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి మణిదాసుకు అందజేశారు. అనంతవరం గ్రామంలో 14 మంది వలంటీర్లు పని చేస్తున్నారు. గురువారం తొమ్మిది మంది వలంటీర్లు రాజీనామా పత్రాలు అందజేశారు.

చలివేంద్రం ఏర్పాటు



భట్టిప్రోలు: వేసవి దృష్ట్యా భట్టిప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రతి నిత్యం కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పరిశుద్ధరావు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

నేడు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

రేపల్లె రూరల్: పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్, బవుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావులు పాల్గొనే కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

రేపల్లె రూరల్: పురపాలక సంఘ పరిధిలోని మంచి నీటి చెరువుల్లో నీటి మట్టం చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో నీటి నిల్వలు తక్కువ రోజులు మాత్రమే ఉండటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శేషాద్రి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు మంచినీటి చెరువు నింపుకునేందుకు నీరు విడుదల చేసే వరకు పట్టణంలో మంచినీటి సరఫరా తక్కువగా ఉంటుందన్నారు. మంచినీటి చెరువు నీటితో నింపిన వెంటనే నీటి సరఫరా యధావిధిగా ఇవ్వబడుతుందన్నారు. ప్రజలు ఈ అంశాన్ని గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

రామాయణ పఠనంతో జీవితం ఆనందమయం



పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గురువారం సంక్షిప్త రామాయణంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఆలయ అధ్యక్షులు సీహెచ్.మస్తానయ్య, సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కె.వి.కోటేశ్వరరావు ప్రవచనాన్ని కొనసాగిస్తూ మానవుడు తన జీవితాన్ని ఆనందమ యం చేసుకోవాలంటే రామాయణ పఠనం అత్యంత ఆవశ్యకం. జీవితంలో అజ్ఞానాన్ని దూరం చేసి జ్ఞాన మార్గంలో నడవాలంటే మానవులు ప్రతిరోజు కొంతసమయాన్ని కేటాయించి రామాయణ పఠనం చేయడం ద్వారా శాంతి, సౌఖ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మన్నవ రవిప్రసాద్, తూనుగుంట్ల సుందరరామయ్య, వి. శివారెడ్డి, అంకినీడు ప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్నతోనే సామాజిక సాధికారత

- వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు
- భట్టిప్రోలులో నియోజకవర్గ స్థాయి గౌడ సంఘీయుల ఆత్మీయ సమ్మేళనం



గౌడ సంఘీయుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

భట్టిప్రోలు: దేశ చరిత్రలో సీఎం వైఎస్ జగన్ పాలనలోనే సామాజిక సాధికారత సాధ్యమైందని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. భట్టిప్రోలులో బుధవారం రాత్రి వేమూరు నియోజకవర్గ స్థాయి గౌడ సంఘీయుల ఆత్మీయ సమ్మేళన సభ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబం సామాజిక అభివృద్ధి చెంది సమాజంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని వివరించారు. ఈ సామాజిక సాధికారత ఎవరి వల్ల సాధ్యమైందో ప్రజలు ఆలోచించాలన్నారు. టీడీపీ హయాంలో విద్య, వైద్యం వంటి ప్రాధాన్య రంగాలను నిర్వీర్యం చేశారని అన్నారు. జగన్ సీఎం అయిన వెంటనే అన్ని రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ సామాజిక విప్లవం తీసుకువచ్చారన్నారు. అవినీతి లేకుండా, లంచగొండులకు అవకాశం ఇవ్వకుండా అనేక సంక్షేమ పథకాలను జగన్ బటన్ నొక్కి అర్హులైన లబ్ధిదారులకు నేరుగా అందజేసి వారి జీవన ప్రమాణాలు పెంచారన్నారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెనుకబడిన అనేక వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రాధాన్యతను ఇచ్చారని గుర్తు చేశారు. పొత్తులు పెట్టుకున్న పార్టీలను నమ్మితే నట్టేట ముంచుతారని వారి వల్ల పేదలకు మేలు కన్నా కీడు జరిగేందుకే అవకాశం ఉందని పేర్కొన్నారు. తొలుత చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, జీడీసీసీ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి, కాటూరి శివనాగేశ్వరరావు, గుంటూరు అర్బన్ గౌడ సంఘం అధ్యక్షులు పీటా సుబ్బ రామయ్య, మండల జేఏసీ కన్వీనర్ గోవర్ధనగిరి చినబుజ్జి, పార్టీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బెల్లంకొండ శివపార్వతి, కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సూరేపల్లి సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి, గౌడ సంఘ నాయకులు కొనకాల శ్రీనివాసరావు, పడమట సాయి, వాకా అంకబాబు, మోర్ల సత్యన్నారాయణ(బాబు), మల్లోలు నాగబాబు, మోర్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న వరికూటి

సంక్షేమ ఫలాలతో కుటుంబాల ఆర్థిక పరిపుష్టి

మోదుకూరు(వేమూరు): సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం అభివృద్ధి చెందడం జరిగిందని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. చుండూరు మండలంలోని మోదుకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాది సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్య, గ్రామ సర్పంచ్ బి సాలీ, మండల పార్టీ అధ్యక్షుడు అనపు రెడ్డి రాఘు రామిరెడ్డి, గాదె శివరామకృష్ణ రెడ్డి, అనపురెడ్డి వీరారెడ్డి, కొండ శివప్రసాద్ రెడ్డి, ఉప ఎంపీపీ అల్ల వెంకట రమణా రెడ్డి, గ్రామ సర్పంచ్ వుయ్యూరి అప్పిరెడ్డి, పందిపాటి ఏసు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన వృద్ధుల వెతలు

- లబ్ధిదారులకు తప్పని తిప్పలు
- నియోజకవర్గంలో 50 శాతానికి పైగా పంపిణీ



నిజాంపట్నం సచివాలయం వద్ద పింఛన్ల కోసం పడిగాపులు పడుతున్న లబ్ధిదారులు

రేపల్లె రూరల్: రేపల్లె నియోజకవర్గంలో రెండో రోజూ పింఛన్‌ల కోసం వృద్ధుల ఎదురుచూపులు తప్పలేదు. తొలిరోజు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో 50 శాతంకు పైగా పంపిణీ చేయగా రెండో రోజు గురువారం పింఛన్‌ల పంపిణీ ఆయా సచివాలయాలలో పంపిణీ చేశారు. ముఖ్యంగా నిజాంపట్నం మండలంలోని పలు సచివాలయాల వద్ద పింఛన్‌ల కోసం లబ్ధిదారుల ఎదురు చూపులు అధికంగా కనిపించింది. రేపల్లె పట్టణం, రూరల్ మండలాలలో గురువారం సాయంత్రం నాటికి 95 శాతం పైగా పెన్షన్‌ల పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. చెరుకుపల్లి, నగరం మండలాలలో 95 శాతం, నిజాంపట్నం మండలంలో 90 శాతం పింఛన్ పంపిణీ జరిగింది. వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల వద్ద లబ్ధిదారులకు నీడనిచ్చేందుకు పందిళ్ల ఏర్పాటుతో పాటు తాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

రేపల్లె రూరల్: పురపాలక సంఘ పరిధిలోని మంచి నీటి చెరువుల్లో నీటి మట్టం చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో నీటి నిల్వలు తక్కువ రోజులు మాత్రమే ఉండటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శేషాద్రి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు మంచినీటి చెరువు నింపుకునేందుకు నీరు విడుదల చేసే వరకు పట్టణంలో మంచినీటి సరఫరా తక్కువగా ఉంటుందన్నారు. మంచినీటి చెరువు నీటితో నింపిన వెంటనే నీటి సరఫరా యధావిధిగా ఇవ్వబడుతుందన్నారు. ప్రజలు ఈ అంశాన్ని గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కుటుంబీకులు

గోవాడ(అమర్తలూరు): అమర్తలూరు మండలం గోవాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన 7 కుటుంబాల వారు వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన ప్రతి వ్యక్తికీ పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గండి కోటయ్య, గండి కోట నల్లయ్య, గండి కోట వెంకటేశ్వర్లు, సత్తెనపల్లి శివ శంకర్, గండి కోట తిరుపతమ్మ, సుబ్బారావు, గోపి పాల్గొన్నారు.

బాపట్ల చరిత్ర పుస్తకావిష్కరణ



బాపట్ల: బాపట్ల జిల్లా ఖ్యాతి విశిష్టమైనదని ఆర్డీఓ గంధం రవీందర్ పేర్కొన్నారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జిల్లా ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం బాపట్ల చరిత్ర పుస్తకావిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా చరిత్ర పుస్తకంలో ఉన్న పలు విషయాలను గుర్తు చేసుకున్నారు. ఎర్రా ప్రగడ, శ్రీనాథుడు వంటి ఎందరో మహా కవులు ఇక్కడ జన్మించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు, పర్చూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఆర్ఐలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుంటూరు ఈస్ట్: మానసిక రోగి కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంకమ్మరావునగర్‌కు చెందిన ఎ.రాజు (32) మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈనెల 1న సిగరెట్ కాల్చే క్రమంలో అగ్గిపుల్ల జేబులో వేసుకున్నాడు. మంటలు వ్యాపించి తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అతనిని జీజీహెచ్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాంకేతిక నైపుణ్యాలతో ఉజ్వల భవిష్యత్



గుంటూరు ఎడ్యుకేషన్: ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెనాలి ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామ్‌చంద్ పేర్కొన్నారు. జేకేసీ కళాశాలలో ''కంప్యూటర్ సైన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్'' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ సదస్సు గురువారం ముగిసింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కంప్యూటర్ సైన్స్ రంగంలో ఒడిదుడుకులను తట్టుకుని విజయం సాధించేందుకు కాలానుగుణమైన విషయ పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జీపీటీ తదితర సాంకేతిక విజ్ఞానంలో గల అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించిన సదస్సులో భాగంగా వివిధ కళాశాలల నుంచి వచ్చిన 120 మంది పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధన పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్, కరస్పాండెంట్ జాగర్లమూడి మురళీమోహన్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్సార్కే ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పి.గోపీచంద్, సదస్సు కన్వీనర్ డాక్టర్ వై.సురేష్‌బాబు, కో-కన్వీనర్ వై. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల తప్పనిసరి



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనను త్వరగా పూర్తి చేయాలని, బీఎల్ఓలు తమ పరిధిలోని ఓటర్లకు పోలింగ్ కేంద్రం వివరాలు తెలియచేయాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను, బీఎల్ఓలను ఆదేశించారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సెక్టార్ 3 పరిధిలోని పాత గుంటూరు, వినోభా నగర్, ఎల్బీ నగర్ తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను ఏఆర్ఓలు, సెక్టోరల్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులైన ర్యాంప్‌లు, ఓటర్ల రాకపోకలకు వీలుగా బ్యారికేడింగ్, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యా ల కల్పన వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలు పాఠశాలల్లో ఉన్నందున, కొన్ని గదుల్లో నాడు నేడు పనుల సామగ్రి, ఇతర మెటీరియల్ ఉంటే వాటిని సంబంధిత ప్రధానోపాధ్యాయులతో చర్చించి వేరే గదులకు తరలించాలన్నారు. ఒకే కేంద్రంలో ఉండే ఒకటి కంటే అధికంగా పోలింగ్ స్టేషన్లు ఉంటే ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఏఈని ఆదేశించారు. ప్రతి కేంద్రానికి సంబంధిత పోలింగ్ కేంద్రం నంబర్, బీఎల్ఓ పేరుతో బోర్డ్‌లను ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను, పోలింగ్ కేంద్రాలను సెక్టోరల్ అధికారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఏఆర్ఓలు నియోజకవర్గంలో ర్యాండంగా కొన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలన్నారు. అనంతరం బీఎల్ఓలతో గత ఎన్నికల్లో జరిగిన పోలింగ్ సరళి, పోలింగ్ శాతం ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీఎల్ఓలు తమ పరిధిలో ప్రతి ఓటరు ఓటింగ్‌లో పాల్గొనేలా ఓటింగ్ శాతం పెంచాలని, ఓటర్లకు పోలింగ్ స్టేషన్ వివరాలు తెలియచేయాలన్నారు. పర్యటనలో ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, వెంకటలక్ష్మి, సెక్టోరల్ అధికారులు నాగ శేషు, శ్రీధర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డీఈఈ శ్రీధర్, ఏసీపీలు మురళి, అజయ్ కుమార్, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు,స్కూటీ ఢీ : వ్యక్తి మృతి

నాదెండ్ల: గుంటూరు-కర్నూలు రహదారిపై సాతులూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల వివరాల మేరకు.. ఫిరంగిపురం గ్రామానికి చెందిన ఒడిషా బాల చిన్నా రావు (58)కొవ్వొత్తులు అమ్ముకుని జీవిస్తుంటాడు. ఎప్పటిలానే ఫిరంగిపురం నుంచి తన స్కూటీపై నరసరావుపేటకు బయలుదేరాడు. ఇదే సమయంలో నరసరావుపేట ఆర్టీసీ డిపోకు చెందిన అల్ట్రా డీలక్స్ బస్సు గుంటూరు వైపు వెళ్తోంది. సాతులూరు సబ్ స్టేషన్ వద్దకు రాగానే ఎదురెదురుగా బస్సు, స్కూటీ ఢీకొన్నాయి. దీంతో బస్సు చక్రాలకింద పడి బాలచిన్నారావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు

పట్టణ సీఐ నజీర్‌బేగ్



ఓల్డ్‌టౌన్ అంకమ్మ చెట్టు సెంటరులో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

రేపల్లె రూరల్: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అధిక మొత్తంలో నగదు, ఇతర వస్తువులు రవాణా చేయరాదని పట్టణ సీఐ నజీర్‌బేగ్ చెప్పారు. బీఎస్ఎఫ్ సిబ్బందితో గురువారం ఓల్డ్‌టౌన్ అంకమ్మ చెట్టు సెంటరులో వాహనాల తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. రూ.50 వేలకు మించి నగదు రవాణా చేసే సమయంలో దానికి తగిన ఆధారాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తు సామాగ్రి రవాణా చేయరాదన్నారు. అక్రమ నగదు, ఇతర వస్తువుల రవాణా అడ్డుకునేందుకు పట్టణ సర్కిల్ పరిధిలో అక్కిలేరు, పెనుమూడి-పులిగడ్డ వారధి వద్ద ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటలూ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. కోడ్ ముగిసేంత వరకు ప్రయాణికులు, ప్రజలు సహకరించాలని కోరారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్న కార్యకర్తలు

కర్లపాలెం: చిన్నారుల పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలని సహాయ మాతా శిశు సంరక్షణ శాఖ అధికారి లక్ష్మీ పార్వతి తెలిపారు. పెదగొల్లపాలెం పంచాయతీ గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్త సుజాత ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి ప్రీ స్కూల్ పిల్లలకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ తల్లులు తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం ఇవ్వటంతో పాటు ఆట పాటలతో విద్యను బోధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శేషుకుమారి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

పిట్టలవానిపాలెం: బాపట్ల జిల్లా అభివృద్ధి ఎమ్మెల్యే కోన రఘుపతికే సాధ్యమని వైఎస్సార్ సీపీ నాయకుడు, బాపట్ల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి తనయుడు కోన నిఖిల్ అన్నారు. మండలంలోని కొత్తపాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు అక్కల మురళీ సముద్రాలరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను 99.5 శాతం అమలు చేసి నవరత్నాల రూపంలో సంక్షేమాన్ని ప్రజలకు అందించి ఎన్నికలకు వెళుతున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాను సాధించడంతో పాటు వైద్య కళాశాలను సైతం బాపట్లలో ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతిని మూడవసారి ఆశీర్వదించాలని కోరారు. ఏప్రియల్ 19న ఎమ్మెల్యే అభ్యర్థిగా కోన రఘుపతి నామినేషన్ దాఖలు చేయనున్నారని తెలిపారు. బాపట్ల జిల్లా అభివృద్ధి మరింత ముందుకు వెళ్లాలంటే బాపట్లకు ఎమ్మెల్యేగా కోన రఘుపతి అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కోన రఘుపతిని గెలిపించాలని కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాస రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు అహ్మద్‌హుస్సేన్, భవనంవారి పాలెం ఎంపీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సింధు, మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, శ్యామల సుధీర్ రెడ్డి, బడుగు మాధవి, కుంతం ప్రసన్నరాజు, చేబ్రోలు వీరయ్య, మండే విజయ్‌కుమార్, డి.కోటిరెడ్డి, బడుగు ప్రకాశరావు, సుబ్రమణ్యంరెడ్డి, బొలగాని సుబ్బారావు, సురేష్‌బాబు తదితరులు ఉన్నారు.

వినూత్న ఆలోచనలతోనే నూతన ఆవిష్కరణలు

బ్లూలోటస్ సంస్థ చీఫ్ మెంటర్ డాక్టర్ కుముదిని రవీంద్ర



నూతన ఆవిష్కరణలు పరిశీలిస్తున్న డాక్టర్ కుముదిని రవీంద్ర

గుంటూరు రూరల్: విద్యార్థి వినూత్న ఆలోచనలతో జరిగే నూతన ఆవిష్కరణలు విభిన్న రీతిలో సమాజ దోహదానికి పాటుపడే విధంగా ఉండాలని బెంగళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ బ్లూలోటస్ సంస్థ చీఫ్ మెంటర్ డాక్టర్ కుముదిని రవీంద్ర పేర్కొన్నారు. గత రెండు రోజులుగా చౌడవరం గ్రామంలోని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఇన్నోవేషన్ అండ్ డిజైన్ థింకింగ్, మాస్టరింగ్ అవుట్ కంబేస్డ్ ఎడ్యుకేషన్ ఫర్ ఫ్యాకల్టీ అనే అంశాలపై జరుగుతున్న జాతీయ స్థాయి వర్క్‌షాప్ గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వారి ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులు చేసిన ప్రయోగాలను పరిశీలించారు. డిజిటల్ సేవల ద్వారా జరుగుతున్న నగదు బదిలీ వ్యవహారంలో పిల్లల ద్వారా జరిగే నగదు బదిలీ దుర్వినియోగం కాకుండా హెచ్చరిక చేస్తూ తగు సమాచారాన్ని తల్లిదండ్రులకు చేరవేసే నూతన ఆలోచనతో కూడిన ఆవిష్కరణ, ప్రస్తుతం అందుతున్న వాతావరణ సమాచారం బదులుగా రెండు రోజుల ముందుగానే వివిధ ప్రాంతాల్లో ఏర్పడే స్పష్టమైన వాతావరణ సమాచారాన్ని అందించే నూతన ఆలోచనలతో కూడిన ఆవిష్కరణలు ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థి చదువు పూర్తి చేసుకుని బయటికి వెళ్లే సమయానికి వారికి విద్యతో పాటుగా వివిధ అంశాలపై పూర్తిస్థాయిలో తర్ఫీదు నిచ్చేందుకు అనుసరించాల్సిన పద్ధతులను మెలకువలను ఈ కార్యక్రమంలో ఆమె అధ్యాపక బృందానికి వివరించారు. విద్యార్థి ఆలోచనలను ప్రయోగాత్మకంగా విజయం సాధించడానికి నిపుణులచే నిర్వహించే ఇటువంటి వర్క్ షాప్‌లు దోహదపడతాయని కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, సెక్రటరీ కరస్పాండెంట్ ఆర్.గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ఏవో డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, డాక్టర్ త్రిపుర, డాక్టర్ స్వర్ణశ్రీ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



సెల్ఫీ దిగుతున్న సబ్ రిజిస్ట్రార్ బాలగురవయ్య



ప్లకార్డులతో మహిళలు

తెనాలిఅర్బన్: ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని తెనాలి సబ్ రిజిస్ట్రార్ కె.బాలగురవయ్య కోరారు. తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై కొత్తపేటలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఎన్నికల కమిషన్ ఓటు హక్కు కల్పించిందని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఆయన ఓటర్ సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటో దిగారు. అలాగే ఓటు వేస్తామనే ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమంలో కమిషనర్ బి.శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ అనూష, ఏసీపీ సుబ్బారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు పాల్గొన్నారు.

• మద్యం విక్రేత అరెస్ట్

గుంటూరు రూరల్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని నల్లపాడు పోలీస్ స్టేషన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సీఐ నరేష్ కుమార్ కథనం ప్రకారం జేకేసీ కళాశాల రోడ్డులో కంటి వెంకటరావు అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడు. విషయం తెలిసి దాడిచేయగా అతని వద్ద నుంచి 20 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నామన్నారు.